# 8

# “మనుష్య కుమారుని పోలిన ఒకడు”

## (1:9-17, 20)

బబులోనులో దానియేలు వృద్ధుడైయున్నప్పుడు, ఒక రాత్రి, అతనికి దర్శనం కలిగింది. అతడు “మహా వృద్ధుడ”గువానిని చూచాడు (దానియేలు 7:9). నాలుగు భయంకరమైన మృగములపై ఆయన తీర్పు ప్రకటించాడు. ఆ తరువాత అతడు “మనుష్యకుమారుని పోలిన ఒకని చూచాడు.” తరువాత అతడు యిలా రాశాడు,

> రాత్రి కలిగిన దర్శనములను నేనింక చూచుచుండగా, ఆకాశ మేఘారూఢుడై మనుష్య కుమారునిపోలిన యొకడు వచ్చి, ఆ మహావృద్ధుడగువాని సన్నిధిని ప్రవేశించి, ఆయన సముఖమునకు తేబడెను. సకల జనులును రాష్ట్రములును ఆయా భాషలు మాటలాడువారును ఆయనను సేవించునట్లు ప్రభుత్వమును మహిమయు ఆధిపత్యమును ఆయన కీయబడెను. ఆయన ప్రభుత్వము శాశ్వతమైనది అదెన్నటికిని తొలగిపోదు; ఆయన రాజ్యము ఎప్పుడును లయము కాదు (దానియేలు 7:13, 14).[1]

దానియేలు “మనుష్యకుమారుని పోలిన యొకని” చూచినప్పుడు కలత చెంది మనో దుఃఖము గలవాడైయున్నట్టు కన్పిస్తాడు (దానియేలు 7:15). ఆరువందల సంవత్సరాల తరువాత, ఏజియన్ సముద్రంలోని చిన్న ద్వీపంలో, మరో వృద్ధుడు “మనుష్య కుమారునిపోలిన యొకనిని చూచాడు” (ప్రకటన 1:13)[2]; అతడు చూచినప్పుడు, “చచ్చినవానివలె ఆయన పాదములయొద్ద” పడిపోయాడు (1:17). ఈ “మనుష్య కుమారుడెవరు,” ఆయనను చూచినవారిపైన ఈ ప్రభావం ఎందుకుంటుంది?

ఈ పాఠంలో, ప్రకటన 1:9-20 పఠనను ప్రారంభిద్దాం. ఈ వచనాల్లో, వ్రాయుమని యోహాను ఆదేశాన్ని పొందాడు, కాని అతడు అంతకంటె ఎక్కువ చేశాడు. అతడు తన తొలి దర్శనాన్ని వర్ణించాడు: అది “మనుష్యకుమారుని పోలిన ఒకని దర్శనం.” ఈ దర్శనం గ్రంథమంతటికి వేదికను సిద్ధపరచుతుంది. ప్రకటనను మనం అర్థం చేసికొనడానికి, దానియేలు, యోహానులచే చిత్రింపబడిన ఆయనను మనం ఎరుగవలసి ఉంటుంది. ప్రకటన సందేశంచే మనం దీవించబడాలంటే, ఆయన యెదుట మనం సాగిలపడాలి.

### యోహాను విన్నదేమిటి (1:9-11)

“యోహానను నేను, మీ సహోదరుడను” అనే మాటలతో యోహాను మొదలు పెడతాడు (9ఎ వ.). తన అపోస్తలత్వాన్ని గాని, అధికారాన్ని గాని అతడు తన పాఠకులకు

గుర్తు చేయలేదు; కేవలం ఒక సహోదరుడు గానే తన్నుతాను గుర్తింపజేసికొన్నాడు.

"యేసును బట్టి కలుగు శ్రమలోను రాజ్యములోను సహనములోను పాలివాడనని" తన్నుతాను సూచించుకున్నాడు (9బి వ.). "పాలివాడను" అని తర్జుమా చేయబడిన గ్రీకు మాటకు "కలిసి పంచుకొను," "సమిష్టిగానుండు" అని అర్థమిస్తుంది. తన పాఠకులతో యోహాను మూడు విషయాలలో "పాలివాడు." శ్రమలోను, రాజ్యములోను, సహనము లోను. "ప్రకటనలో[3] ఈ మూడును కీలకమైన చర్చనీయాంశాలు" – మొదటి శతాబ్దపు క్రైస్తవుల జీవితాల్లోనుండి వేరుచేయలేనివి.

శ్రమలు క్రైస్తవులు అనుభవించుతున్నవాటిని సూచిస్తున్నాయి. "శ్రమలు" అని తర్జుమా చేయబడిన మాటకు అసలైన భావం "ఒత్తిడి," అయితే క్రొత్త నిబంధనలో, "హింసయనే సంఘటనల ఒత్తిడిని అది వర్ణిస్తుంది."[4]

క్రైస్తవులు హింసింపబడడానికి కారణం వారు రాజ్యంలో ఉండడమే. దానియేలు ప్రవచనములో, మనుష్య కుమారుని పోలిన ఒకనికి రాజ్యమియ్యబడింది. క్రీస్తు ఆరోహణుడై "దేవుని కుడిపార్శ్వమున" కూర్చున్ననాడే ఆ ప్రవచనం నెరవేర్చబడింది (అపొ. 2:32–36). భూమిమీద తన రాజ్యం స్థాపింపబడడానికి క్రీస్తు పరిశుద్ధాత్మను పంపారు (అపొ. 2:1–4; అపొ. 1:6–8 చూడు). ఆ రాజ్యము సంఘముగా తెలియబడింది (మత్తయి 16:18, 19), ఆ రాజ్యంలో యోహానును, అతని పాఠకులును అతనితో సహ పాలివారైయున్నారు (1:6, 11).[5] వారి నమ్మకత్వం తమ రాజైన క్రీస్తుకే గాని, డొమిషియన్ చక్రవర్తికి కాదు, శ్రమలు సహజ ఫలితమైయుంది (యోహాను 16:33; అపొ. 14:19).

రాజ్యములో ఉన్నవారికి సహనం అవసరమైయుంది[6] – వారికి బాధలు కలిగినా నమ్మకముగా నిలిచియుండే సామర్థ్యం (ప్రకటన 14:12; మత్తయి 24:13; 2 తిమోతి 2:12). వారు "తోటి పాలివారు" అనే వాస్తవం విడువని యత్నములో ఉండునట్లు వారిని నిలుప సహాయపడుతుంది; వాటిని పంచుకున్నప్పుడు భారములు తేలికగా ఉంటుంది. "క్రీస్తునందున్నారు" అనే వాస్తవం కూడ వారికి సహాయం చేస్తుంది. "క్రీస్తునందు" అనే ప్రయోగం క్రొత్త నిబంధన యందంతటా వాడబడింది, క్రీస్తుతో క్రైస్తవులకున్న ప్రత్యేక సంబంధాన్ని సూచించడానికి (రోమా 16:3; 1 కొరింథీ. 1:2). యోహాను యొక్క పాఠకులు క్రీస్తులోనికి బాప్తిస్మం పొందినవారు (గలతీ. 3:26–28), వారు సాగిపోడానికి క్రీస్తునందు బలం కనుగొంటారు.

వ్రాయడానికి తాను ఆజ్ఞను పొందినప్పుడు భౌతికంగా తానెక్కడ ఉన్నాడో యోహాను తెలిపాడు: "దేవుని వాక్యము నిమిత్తమును యేసును గూర్చిన సాక్ష్యము నిమిత్తమును అతడు[7] పత్మాసు ద్వీపమున పరవాసియైయున్నాడు" (9సి వ.). "ఒంటరిగా గాలిచే కొట్టబడే ద్వీపమైయుండి,"[8] రోమీయుల చెరసాలగా పత్మాసు ఉపయోగించబడేది.

దేవుని వాక్యాన్ని ధైర్యంగా ప్రకటించినందుకును, క్రీస్తును గూర్చి తనకున్న సాక్ష్యం చెప్ప మానుకోనందుకును యోహాను పత్మాసు ద్వీపంలో పరవాసిగా చేయబడ్డాడు.[9] తన్ను మౌనంగా ఉంచడానికి రోమా ప్రభుత్వం అతనిని అక్కడికి పంపివేసింది. అయితే తిరిగి బలము పొందిన స్వరాన్ని ప్రభువు అతనికియ్యబోతున్నారు.

అతి ప్రాముఖ్యమైన వాస్తవాన్ని యోహాను పంచుకున్నాడు – వ్రాయమని చెప్పినప్పుడు

అతడు ఆత్మవశుడైయున్నాడు: "ప్రభువు దినమందు **ఆత్మ** వశుడనైయుండగా" (10ఎ వ.).[10] "ప్రభువు యొక్క దినము" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదం "ప్రభువునకు చెందినదని" ఒక ప్రత్యేకమైనదాన్ని సూచిస్తున్నట్టుంది.[11] క్రొత్త నిబంధనలో ఈ పదం రెండుసార్లు మాత్రమే కన్పిస్తుంది: అది యిక్కడను, 1 కొరింథీ. 11:20లోను, అక్కడ అది "ప్రభురాత్రి భోజనాన్ని" గూర్చి చెప్తుతుంది. సంఘం యొక్క ఆరంభ దినాలనుండి కూడ[12] "ప్రభువు దినము" అనేది ఆదివారాన్ని సూచించడానికి మాత్రమే వాడబడింది[13] – అది ప్రభువు మృతులలోనుండి లేపబడిన దినం (మత్తయి 28:1; లూకా 24:1). నేడు, ప్రభువు దినాన ప్రభురాత్రి భోజనంలో మనం పాలుపొందుతాం (అపొ. 20:7).

"ఆత్మవశుడనైయుండగా" అనే ప్రయోగాన్ని చూడు. 4:2లో అదే ప్రయోగం ఉపయోగించబడింది. రెండింటిలోను, అక్షరార్థమైన తర్జుమా "ఆత్మలో నేను ఉండ వచ్చితిని." 4:2లో "ఆత్మయందు" అనేది, యోహాను ఆత్మ పరిశుద్ధాత్మ వశమైనట్టు సూచిస్తుంది.[14] అది దాదాపు 1:10లోని అర్థమే అయ్యుండవచ్చు.[15] "ప్రభువు దినం"లో యోహాను పరిస్థితి ప్రభువు యొక్క ప్రత్యక్షతను పొందే రూపంలో ఉంది.[16] ప్రభువు దినం ఆరాధన దినమైయున్నందున, ఆ "కొంత" యోహాను యొక్క ఆరాధనా అనుభవమై యుండవచ్చు. నా మనస్సులో ఉన్న చిత్రం యిలా ఉంది.

గత 60 సంవత్సరాలుగా ఉన్న రీతిని యోహాను ఆదివారం పెందలకడ లేచాడు. సూర్యోదయం అయ్యేసరికి అతడు తూర్పువైపున నీలి వర్ణపు నీటికి అడ్డంగా ఒక రాతిమీద కూర్చుండి చూస్తూ ఉండవచ్చు. అలలు బలంగా కొట్టుతుండగా నీళ్ళ చింది తన ముఖం మీద కొట్టుతుండవచ్చు, కాని అతని ఆలోచనలు సముద్రానికి అడ్డంగా సాగి, ఆరాధనకై సహోదరులు కూడే దగ్గరకు వెళ్లాయి. తాను ప్రేమించిన ముఖాలు తన కండ్ల యెదుటికి రాగా అతని కండ్లలోనుండి నీరు ఉబికాయి. వారు ప్రార్థించుతూ, రొట్టె విరుస్తూ, పాటలు పాడుతున్నట్టు అతడు చూడగలడు. అక్కడ, తాను ఒంటరిగా ఉన్న చోట, తన సొంత స్వరం ఎత్తి, ముసలి, నెర విడిచిన గాని, ఉద్వేగంతో నిండినదైయుంది: "ఆయన మనలను తన తండ్రియగు దేవునికి ఒక రాజ్యముగాను, యాజకులనుగాను జేసెను" (6 వ.).

అంతలో తన క్రిందనున్న భూమి క్రుంగిపోతున్నట్టుంది. దిఙ్మండలము అదృశ్య మయ్యింది. యోహాను యొక్క ఆత్మ కాలము స్థలమనే సంకెళ్లనుండి విడిపింపబడింది. తన చుట్టునున్న భౌతిక లోకంతో సంబంధాలు లేనట్టయ్యింది. అతడు "ఆత్మవశుడై" యున్నాడు. అతడు చూచాడు, కాని భౌతిక నేత్రాలతో కాదు. అతడు విన్నాడు, కాని భౌతికమైన చెవులతో కాదు. రక్షకునితో ఆత్మ సంబంధమైన, నేరైన సంబంధంలో ఉన్నాడు.[17]

అప్పుడు వెనుకనుండి వచ్చిన భీకర స్వరము అతని దృష్టిని ఆకర్షించింది. "ఆ స్వరము[18] బూర ధ్వనిలా" తేటగాను, ఆజ్ఞాపించినట్టున్ను వినిపించింది (10బి వ.).[19] ఆ స్వరం యిలా అంది,[20] "–నీవు చూచుచున్నది పుస్తకములో వ్రాసి,[21] ఎఫెసు, స్ముర్న, పెర్గము, తుయతైర, సార్దీస్, ఫిలదెల్ఫియ, లవొదికయ అను ఏడు సంఘములకు పంపుమని చెప్పుట నా వెనుక వింటిని"[22] (11 వ.). గత యిరువది సంవత్సరాలుగా ఎఫెసులోని స్థానిక సంఘంలో సభ్యుడుగా ఉన్నాడు, మరియు ప్రస్తావింపబడిన యితర స్థలాల్లోని సహోదరులను యోహాను ఎరుగును.

## యోహాను చూచిందేమి (1:12-16, 20)

ప్రకటనకు సంబంధించిన విశేషమేమంటే, సంవత్సరాలుగా అపొస్తలుడు వినని స్వరాన్ని అది గుర్తు చేస్తుంది. "నాతో మాటలాడుచున్న స్వరమేమిటో అని చూడ తిరిగితిని"[23] అని యోహాను అన్నాడు (12ఎ వ.). అతడు తిరుగగా, ఆరు దశాబ్దాలుగా తాను చూడని ఒక స్నేహితుని అతడు గుర్తుపట్టాడు, కాని అంతకు ముందు తానెన్నడు చూడని రూపంలో ఆయనను చూచాడు:

> తిరుగగా ఏడు సువర్ణ దీపస్తంభములను, ఆ దీపస్తంభముల మధ్యను మనుష్య కుమారుని పోలిన యొకనిని చూచితిని.[24] ఆయన తన పాదములమట్టునకు దిగుచున్న వస్త్రము ధరించుకొని రొమ్మునకు బంగారుదట్టి కట్టుకొనియుండెను. ఆయన తలయు తలవెంద్రుకలును తెల్లని ఉన్నిని పోలినవై హిమమంత ధవళముగా ఉండెను. ఆయన నేత్రములు అగ్ని జ్వాలవలె ఉండెను; ఆయన పాదములు కొలిమిలో పుటము వేయబడి మెరయుచున్న అపరంజితో సమానమై యుండెను; ఆయన కంఠస్వరము విస్తార జల ప్రవాహముల ధ్వనివలె ఉండెను. ఆయన తన కుడిచేత ఏడు నక్షత్రములు పట్టుకొని యుండెను; ఆయన నోటినుండి రెండంచులు గల వాడియైన ఖడ్గమొకటి బయలు వెడలుచుండెను; ఆయన ముఖము మహా తేజస్సుతో ప్రకాశించుచున్న సూర్యునివలె ఉండెను (13–16 వచనాలు).

ప్రభువైన యేసు తన మహిమ అంతటితోనుండగా యోహాను తన నేత్రాలు విప్పి తేరి చూచాడు.[25] దానియేలైతే ఆయనను "మనుష్యకుమారుని పోలిన యొకని" మాత్రమే ఎరుగును!

ప్రతి దర్శనానికి మనం వచ్చినప్పుడు, మొత్తం మీద దర్శనం యొక్క సందేశమేమో చూడ ప్రయత్నించుదామని నేను ముందుగా చెప్పాను. ఆ వర్తమానాన్ని హెచ్చు చేయడానికి వివరాలు ఎలా పనికి వస్తాయో అప్పుడు మనం పరిశీలన చేద్దాం. దర్శనం యొక్క ప్రథమ ఉద్దేశంనుండి దృష్టిని తొలిగించకుండునట్లు, చివరిగా, దాని సంపూర్ణతతో మరల దాన్ని చూద్దాం.[26] గ్రంథంలోని తొలి దర్శనమిది, దీనిపై ఆలాటి పంథాను అనుసరించుదాం.

ఈ దర్శనాన్ని రాబోవు దర్శనాలను చిత్రించడానికి మనం ప్రయత్నిస్తుండగా, కేవలం అవి దర్శనాలు మాత్రమే గాని వాస్తవాలు కావని గుర్తుంచుకోవాలి. యోహాను పూర్తిగా మేల్కొనియున్నాడు, అయితే తాము చూచే దర్శనములయందు కలవంటి విధానం యింకా ఉంది. రూపాలు కదులుతూ, మారుతూ ఉంటాయి; అవిరుద్ధత అనవసరం; అసంభవాలు మినహాయింపు కావు, నియమాలు.[27] ఉదాహరణకు, ఈ దర్శనంలో, క్రీస్తు ప్రభువు ఏడు నక్షత్రాలను తన చేత ఎలా పట్టుకుంటారు (1:16; 2:1)? మన సూర్యునివలె, నక్షత్రాలు మండుచున్న గ్యాజులతో నిర్మాణమైయున్నాయి; మరియు నక్షత్రాలు సూర్యుని అంత లేక అంతకంటె పెద్దవి గదా! పైగా, ప్రభువు యొక్క కుడి చేయి ఏడు నక్షత్రాలను పట్టుకొనియుండి, అదే చేతిని యోహాను మీద ఎలా పెట్టగలరు (1:17)? ఈ ప్రశ్నలకు జవాబులుండవు – అందులో పాయింటూ ఉండదు. దర్శనంలో ఏదైనా సాధ్యమే.

నేను ప్రకటనను ఉపదేశించేటప్పుడు, విద్యార్థులు దర్శనమంతా చూచి, వివరాలను పరిశీలించునట్లు ప్రతి దర్శనాన్ని నేను తరచుగా రఫ్ స్కెచ్ వేస్తా. అదే సమయంలో, దర్శనాన్ని చాక్ బోర్డుమీద గాని, పేపరుమీద గాని లేక గుడ్డమీద గాని పెయింట్

చేయడం కష్టమని తలంచుతాను. యోహాను దర్శనాలను మనం చర్చిస్తుండగా, దాని అసలు సమాచారమేమో దానిపై దృష్టి నిలుపుతాము గాని వివరాలమీద కాదు. ఈ మొదటి దర్శనాన్ని ఆలోచించుదాం పదా.

**దర్శనమంతా ఒకసారి**

యోహాను తిరిగినప్పుడు, తొలుత తాను చూచిన ప్రకాశంతో దాదాపుగా అంధుడుగా చేయబడినట్టు ఆ మహిమతో ముంచివేయబడ్డాడు. అతని కండ్లు సర్దుకున్న తరువాత, దీపముల వృత్తాలను అతడు చూడగలిగాడు. మేలిమి బంగారముతో చేయబడిన ఏడు గంభీరమైన దీపస్తంభముల మీద నిలిచియున్న మిణుకు మిణుకుమంటున్న దీపాలున్నాయి.[28] ఆ దీపస్తంభముల మధ్య యోహాను ఒకని చూచాడు, ఆయన కన్పించడంతో యోహాను వణికాడు. రాజువలె పాదముల మట్టుకు దిగుచున్న అంగీని ధరించుకున్నాడు. "రొమ్మునకు బంగారు దట్టి" (NRSV) కట్టుకొని యున్నాడు. చాపిన ఆయన అరచేతిలో మెరయుచున్న ఏడు నక్షత్రాలున్నాయి. యోహాను ఆయన కాళ్లవైపు చూచాడు: అవి మెరయుచున్న అపరంజివలె ఉన్నాయి. "కొలిమిలో పుటమువేయబడినప్పుడు" ఉండే రూపంలో[29] ఆయన ఎక్కడ నడిచినా, మంట మండిన గురుతులుగా ఆయన అడుగు జాడలు నిలిచిపోయాయి.

ఏదియెలాగున్నా, యోహాను కన్నులు ఆయన ముఖంవైపు మళ్లించబడ్డాయి. ఆయన తల వెంద్రుకలు తెల్లని ఉన్నిని పోలినవై హిమమంత ధవళముగా ఉన్నాయి. ఆయన యోహానువైపు చూచాడు. అతని కండ్లు బాధింపబడునంతగా "ఆయన కన్నులు అగ్ని జ్వాలవలె మెరుస్తున్నాయి." ఆయన కేవలం యోహానువైపు చూడడం మాత్రమే కాదు; ఆయన అతని లోపలికిని చూచాడు! ఆయన తన పెదవులు విప్పగా, "ఆయన కంఠ స్వరము విస్తార జల ప్రవాహముల ధ్వనివలె ఉండెను." అప్పుడు ఆయన నోటనుండి రెండంచుల ఖడ్గమొకటి బయలువెడలింది.[30] తటాలున, మధ్యాహ్నపు సూర్యునివలె ఆయన ముఖము ప్రకాశించెను – యోహాను తన కన్నులను త్రిప్పుకొన్నాడు.

ఆ దృశ్యంనుండి నీవు ఏ యింప్రెషన్ను పొందావు? నేను నా యింప్రెషన్ను యివ్వక ముందు, నీ సొంత రియాక్షన్ గూర్చి ఆలోచించు. 12నుండి 16 వచనాలవరకు తిరిగి మరోసారి చదువు. తరువాత ఆ దృశ్యాన్ని గూర్చి నా ఆలోచనను తిరిగి చదువు.

అది నీవు చేశావా? ఆ దర్శనాన్ని, మహిమను, గాంభీర్యతను, పరిశుద్ధతను గూర్చి ఏ మాటలు నీ మనస్సుకు తడతాయి? ఇవి ఈలాటి మాటలు నిజమునకు తగినవై ఉంటాయి. "అధికారం/శక్తి" నీ మనస్సుకు తట్టుతుందా?[31] "మనుష్యకుమారుని పోలిన ఈ మనుష్యుడు నాకు శక్తివంతుడైయున్నాడు!" ఆయన వస్త్రధారణ ఏలు అధికారము గలవాడైయున్నట్టు సూచిస్తుంది. ఆయన ఉరుమువంటి స్వరము ఆజ్ఞాపించు అధికారము గలవాడైయున్నట్టు తెలుపుతుంది. చొచ్చుకొనిపోవు ఆయన కనుదృష్టి ఎరుగుటకు శక్తిగలవాడైయున్నట్టు ప్రకటిస్తుంది. మండుచున్న పాదాలు, నోటినుండి ఖడ్గము ఆయన శిక్షించ శక్తిమంతుడైయున్నట్టు ప్రకటిస్తాయి.

**దర్శన వివరణ**

వాటంతట అవే దర్శనంలోని వివరాలు తరచుగా ప్రాముఖ్యత లేనివైయుంటాయి. కాని మొదటి దర్శనంలోని వివరాలు ప్రాముఖ్యమైనాయి. ఏడు సంఘాలకు వ్రాసిన ఉత్తరాల్లో, యేసును గూర్చిన వర్ణనలు (2:1, 8, 12, 18; 3:1, 7), ఈ దర్శనంనుండే ప్రధానంగా తీయబడ్డాయి – సంబోధింపబడిన స్థానిక సంఘం యొక్క అవసరతలకు అవి నేరుగా సంబంధం కలిగి ఉన్నాయి.[32] గనుక, సాధారణ సందర్భాలకు సంబంధించినట్టు కాకుండ, యిందులో ప్రతి భాగానికి మనం ఎక్కువ శ్రద్ధ యివ్వవలసి వస్తుంది.

"ఏడు దీపస్తంభాలతో" (12బి వ.), యోహాను ప్రారంభించిన చోటునుండే మనం మొదలుపెడదాం. ప్రత్యక్ష గుడారములో ఉండిన దీపస్తంభం ఏడు శాఖలుగా ఉన్నది యివి మనకు గుర్తు చేస్తాయి (నిర్గమ. 25:31, 32), కాని యిక్కడ కొంచెం మార్పుంది. (ఈ మార్పు కొరకు ఎల్లప్పుడు చూడు.) ఇవి వేరు వేరుగా నిలిచిన దీపస్తంభాలై యున్నాయి.[33] "ఆ ఏడు దీపస్తంభములు ఏడు సంఘములని" 20వ వచనంలో ప్రభువు తెలిపారు, ఆసియాలోని ఏడు స్థానిక సంఘాలైయున్నాయి.

సంఘాలు దీపాలు కావు, అవి దీపస్తంభాలైయున్నాయి – దీపములు పెట్టడానికి అనువైనవి (మత్తయి 5:15 చూడు). యేసు తానే వెలుగైయున్నారు (యోహాను 8:12). క్రైస్తవులు ఆ వెలుగును ప్రతిఫలించువారై ఉన్నారు (మత్తయి 5:14–16; ఫిలిప్పీ. 2:15), లోకమంతయు దాని చూచునట్లు సంఘము దానిని ఎత్తి పట్టుతుంది (ఎఫెసీ. 3:21).[34]

లోహములలో అతి ప్రశస్తమైన, బంగారంతో ఆ దీపస్తంభాలు చేయబడ్డాయి. సంఘము క్రీస్తునకు ప్రశస్తమైనదైయుంది (అపొ. 20:28; ఎఫెసీ. 5:23, 25). దీన్ని ఆలోచించు: దీపస్తంభాలు ఏడు వాస్తవమైన స్థానిక సంఘాలైయున్నాయి, వాటిలో కొన్ని పేద, దుర్బలమైన సమస్యలతో విరిగిపోయినవై ఉన్నాయి. కాకపోయినా, వాటన్నిటికి ఒక ఉద్దేశముంది (సువార్త వెలుగును ఎత్తి పట్టడం), అవి యింకను ప్రభువునకు ప్రశస్తమైనవిగా ఉన్నాయి![35] నీవు ఆరాధిస్తున్న స్థలంలోని సంఘం ఎంత చిన్నదైనప్పటికిని, ప్రభువునకు నమ్మకంగా ఉన్నట్టయితే, ఆయన దృష్టిలో అది బంగారుకంటెను ఎక్కువ విలువైనదిగా ఉంటుంది!

అప్పుడు, "దీపస్తంభాల మధ్య" యోహాను ప్రభువును చూచాడు (13ఎ వ.). మొదటి శతాబ్దపు క్రైస్తవులు విడిచిపెట్టియున్నట్టు భావించుచుండవచ్చు, కాని క్రీస్తు అక్కడ ఉన్నారు (మత్తయి 18:20; 28:20లను చూడు). స్థానిక సంఘాలు ఒంటరిగాను, చక్కని రక్షణ లేనివన్నట్టు భావించవచ్చును, అయితే యేసు వారి "మధ్యనున్నారు" (13ఎ వ.; KJV). నాడు (నేడు) యేసు సంఘము యొక్క ఐక్యపరచునట్టియు, బలమైనట్టియు సూత్రమై ఉన్నారు.

నేడు, ఆయన కనబడే చోటులో తప్ప, అనేకులు క్రీస్తును ప్రతి చోటను వెదకుతున్నారు. చారిస్మాటిక్ నాయకులందు, మానవ కల్పిత సహవాసములందు, "నవయుగపు" దైవ ధ్యాన సిద్ధాంతమునందు వారు చూడసాగారు. నీవు యేసును కనుగొనగోరితే, ఆయనను తన సంఘంలో చూడు. యేసు ఉన్న చోట నీవు ఉండగోరితే, ఆయన ప్రజలతో ఆరాధించు.

"మనుష్యకుమారుని పోలినయొకడు" అని ఆయనను సూచిస్తూ, యోహాను యేసును వర్ణింపసాగాడు[36] (13బి వ.; 14:14 చూడు). యేసు భూనివాస కాల పరిచర్యలో, ఆయనకు యిష్టమైన సొంత పేరు "మనుష్య కుమారుడు" (ఉదాహరణకు, మత్తయి 8:20 చూడు). సువార్త రచనల్లో ఈ ప్రయోగం 80 కంటె ఎక్కువ సార్లు కన్పిస్తుంది. ఈ పేరుకు మెస్సీయకు సంబంధించిన భావార్థముంది (దానియేలు 7:13).

మొదట, యేసు యొక్క వస్త్రధారణ వర్ణన చూద్దాం: "ఆయన తన పాదముల మట్టుకు దిగుచున్న వస్త్రము ధరించుకొని రొమ్మునకు బంగారుదట్టి కట్టుకొనియుండెను" (13బి వ.). వస్త్రధారణ సాధారణంగా పని చేసేవానిది కాదు, రాజుకు సంబంధించింది (యెషయా 6:1 చూడు).[37]

తరువాత, యేసు అనే వ్యక్తిమీద యోహాను దృష్టి నిలిపాడు: "ఆయన తలయు తల వెంట్రుకలును తెల్లని ఉన్నిని పోలినవై హిమమంత ధవళముగా ఉండెను" (14ఎ వ.; దానియేలు 7:9 చూడు). ఆయన తల వెంట్రుకల తెల్లదనం పవిత్రతను, పరిశుద్ధతను సూచిస్తున్నాయి (యెషయా 1:18); వయస్సుకున్న జ్ఞానం కూడ అందు గుప్తమై యుండవచ్చు (సామెతలు 16:31).

"ఆయన నేత్రములు అగ్ని జ్వాలవలె ఉండెను" (14బి వ.; దానియేలు 10:6 చూడు). "మనం ఎవనికి లెక్క చెప్పవలెనో ఆయన కన్నులకు సమస్తమును మరుగులేక తేటగా కనబడుతున్నాయి" (హెబ్రీ. 4:13; కీర్తన. 139:1-4 చూడు).

"ఆయన పాదములు కొలిమిలో పుటము వేయబడి మెరయుచున్న అపరంజితో[38] సమానమై యుండెను" (15ఎ వ.; దానియేలు 10:6; యెహెజ్కేలు 1:7 చూడు). మీకా 4:13లో "అనేక జనములను త్రొక్కునట్లు" సీయోను కుమారికి ఇత్తడి "పాదాలు" ఇవ్వబడ్డాయి. ప్రకటన 1లోని గురుతుల భాష "దుష్టులను అణగత్రొక్కు" వారిని "పాదముల క్రింద ధూళివలె" (మలాకీ 4:3) అణగద్రొక్కు క్రీస్తు సామర్థ్యాన్ని సూచిస్తుంది.

"ఆయన కంఠ స్వరము విస్తార జల ప్రవాహముల ధ్వనివలె ఉండెను" (15బి వ.; దానియేలు 10:6; యెహెజ్కేలు 43:2 చూడు). ఆయన స్వరము శక్తివంతంగాను, గంభీరంగాను, పత్మాసు యొక్క రాళ్ల తీరంపై దంచుతున్న సముద్ర తరంగాలను పోలి ఉంది. ప్రభువు పలికినప్పుడు, జనులు ఆలకించాలి.

"ఆయన తన కుడిచేత ఏడు నక్షత్రములు పట్టుకొనియుండెను" (16ఎ వ.). కుడి చేయి హస్త బలముగలదై ఉంది (నిర్గమ. 15:16). "నీ కుడిచేయి నన్ను ఆదుకొనుచున్నది" అంటూ కీర్తన రచయిత పాడాడు (కీర్తన. 63:8బి). కాపాడడానికిని, భద్రపరచడానికిని ఏడు నక్షత్రాలను ప్రభువు తన కుడి చేత పట్టుకొన్నారు.

"ఆ యేడు నక్షత్రములు ఏడు సంఘములకు దూతలు" అని తరువాత గుర్తించబడ్డాయి (20 వ.), దీని వివరణ జవాబులనిచ్చే దానికంటె ఎక్కువ ప్రశ్నలను రేకెత్తించాయి. "దూత" అంటే "వర్తమానికుడు" అని అర్థం.[39] ఇది ఒక భూసంబంధమైన వర్తమానికుని సూచించవచ్చు (మలాకీ 3:1; మత్తయి 11:10) లేదా పరలోకపు వర్తమానికుని సూచించవచ్చు (లూకా 2:9);[40] దాని భావాన్ని సందర్భం తీర్మానించాలి.

యేడు నక్షత్రాలు/దూతలు అనే ప్రతి వ్యాఖ్యానానికి దాని సొంత కష్టాలుంటాయి.

మిగిలిన ప్రకటనలో, “దూతలు” అనేది పరలోక సంబంధమైన వర్తమానికులనే ఎల్లప్పుడు సూచించింది. గనుక, 1నుండి 3 అధ్యాయాల్లో అర్థం అలాగే తీసికోవచ్చు – కాని ఈ వ్యాఖ్యానం కొన్ని ప్రశ్నలను రేపుతుంది: 2, 3 అధ్యాయాలలో ఈ దూతలు ఎందుకు చర్చించబడ్డారు, స్థానిక సంఘాల దోషాలకు వారెందుకు బాధ్యులుగా ఎంచబడ్డారు?[41] దూతలకు వ్రాయవలసినట్టుగా (22:16) యోహానుకు వర్తమానమియ్యడానికి యేసు ఎందుకు దూతను పంపవలసి వస్తుంది (2:1, 8)?

భౌతికమైన వర్తమానికులని అనేకులు తలంచుతూ ఉంటారు.[42] యోహాను చెరలో ఉండగా తన్ను చూడడానికి సంఘముచే పంపబడిన ప్రతినిధులై ఉండవచ్చు. మరల మనం యిలా అడుగుతాం. ఈ మనుష్యులకు ఆ ఉత్తరాలను అడ్రస్ చేసి, స్థానిక సంఘముల దోషాలకు వారిని ఎందుకు బాధ్యులనుగా ఎంచాలి? వ్యక్తిగతంగా, నాకిష్టమైన భావమేమంటే – ఆ వర్తమానికులు సంఘ పెద్దలు – హెబ్రీ. 13:17 ప్రకారం, ఏ స్థానిక సంఘంలో పని చేస్తున్నారో ఆ స్థానిక సంఘంలోని ఆత్మలకు అచ్చటి పెద్దలు బాధ్యులు గనుక ఈ వర్తమానికులు పెద్దలు అనే ఐడియాను నేను యిష్టపడతాను. ఏదియెలాగున్నా, అప్పుడు, ప్రతి స్థానిక సంఘంలోను ఒక్క పెద్దకు మాత్రమే అడ్రస్ చేయబడిన సమస్య ఎదురౌతుంది (2:1, 8).[43]

అక్షరార్థమైన వర్తమానికులనే సమస్యను తప్పించుకొనడానికి, దూతలు స్థానిక సంఘముల ఆత్మలను సూచిస్తున్నట్టు కొందరు ప్రయత్నించారు. ఈ వ్యాఖ్యానంలోని తంటా ఏమంటే, అలంకార భాషను వివరించడానికి ప్రభువు అలంకార భాషను వినియోగించారనే అర్థం వస్తుంది.

ఏడు నక్షత్రముల చిక్కు ప్రశ్నను చర్చించడానికి నేను సమయం తీసికొన్నది ప్రకటన పఠనంలో మనకు చివరివరకు అవసరమయ్యే ఒక సూత్రాన్ని నొక్కి చెప్పడానికే: (ఆ నక్షత్రాలు ఎవరు లేక ఏమి) నిశ్చయంగా మనకు తెలియకపోయినా, *ప్రభువువారి పాయింటు ఏమో మనం గ్రహించగలం.* రెండవ అధ్యాయాన్ని చూడు: 1వ వచనంలో, “ఎఫెసులో ఉన్న సంఘపు దూతకు ఈలాగు వ్రాయుము” అని యేసు చెప్పారు; కాని 7వ వచనంలో “**ఆత్మ** సంఘములతో చెప్పుచున్న మాట” అందరు వినాలని ఆయన ఆజ్ఞాపించారు. ఆ నక్షత్రాలు/దూతలు ఎవరు (లేక ఏమై)నప్పటికిని, వారు సంఘాలకు ప్రాతినిధ్యమిచ్చారు – గనుక వారు ఆ సంఘపు సభ్యులైయుండాలి. 1:16లోని క్లుప్తీకరించబడిన భాషకు అర్థమేమైయుండాలంటే, నమ్మకమైనవారిని ప్రభువు తన చేతిలో ఉంచుకుంటారు, ఆయన చేతిలోనుండి ఎవరు (లేదా ఏ ప్రభుత్వము) వారిని “అపహరింప లేరు”[44] (యోహాను 10:28; 2 తిమోతి 1:12 చూడు). ఆ నక్షత్రాలు ఏమి (లేక ఎవరు) అనే దానికంటె, ఈ సందేశాన్ని ఎరగడం ఎంతో ప్రాముఖ్యమయ్యింది కాదా?

ప్రభువు యొక్క వర్ణనలో మరి కొన్ని వివరాలు మిగిలిపోయాయి. “ఆయన నోటినుండి రెండంచులుగల వాడియైన ఖడ్గమొకటి బయలు వెడలుచుండెను” (16బి వ.). దేవుని వాక్యము ఖడ్గమని తరచుగా సూచింపబడినందున (హెబ్రీ. 4:12; ఎఫెసీ. 6:17)[45] మరియు ఆ ఖడ్గము క్రీస్తు ప్రభువు నోటనుండి బయలువెడలుచున్నందున, అది ఖచ్చితంగా దేవుని వాక్యమని గ్రహింపవలసి ఉంటుంది. ఇది సువార్త యొక్క

మంచి వార్తగా తలంచనవసరం లేదు. తన శత్రువుల మీద యిది ప్రభువు తీర్పు అయ్యుంటుంది (యెషయా 49:2 చూడు). అబద్ధ ఉపదేశకులను గూర్చి 2వ అధ్యాయంలో ఆయన యిలా అన్నారు, "... నేను నీయొద్దకు త్వరగా వచ్చి నానోటినుండి వచ్చు ఖడ్గముచేత వీరితో యుద్ధము చేసెదను" (2:16బి; 19:15, 21 చూడు).

చివరిగా యోహాను యిలా రాశాడు, "ఆయన ముఖము మహా తేజస్సుతో ప్రకాశించుచున్న సూర్యునివలె ఉండెను" (16సి వ.). పోలికయేమంటే – అర్ధరాత్రిలో సూర్యుడు మండుతున్నట్టున్నాడు. "ఆయన ముఖము సూర్యునివలె ప్రకాశించెను" అనే రూపాంతరపు దృశ్యం మనం యిక్కడ గుర్తు చేయబడ్డాం (మత్తయి 17:2). ఆ కొండ మీద తగ్గిపోవునదిగా ఉండినది పరలోకంలో శాశ్వతంగా చేయబడింది.

### తిరిగి దర్శనమంతా మరోసారి

మనం ఒక అడుగు వెనుకవేసి దర్శనమంతటిని తిరిగి మరోసారి చూద్దాం. భాగాలను పరిశీలించడంవలన ఈ దర్శనానికి సంబంధించి ఎక్కువ ఆలోచనలు కలిగాయా? 12నుండి 16 వచనాలవరకు నేను మొదట తలంచినప్పుడు "శక్తి" లేక అధికారమనేది నాకు తట్టింది; కాని ఆ దర్శనాన్ని పఠించడంలో కొనసాగినప్పుడు, ఆ తలంపును పెంచవలసియున్నట్టు నేను తీర్మానించుకున్నాను. ఈ గురుతులతో చిత్రింపబడిన శక్తి అటు అనుకూలమైనది, యిటు ప్రతికూలమైనదిగా ఉంది. ఉదాహరణకు యిది తీసికో, 16వ వచనంలోని వర్ణన: ఖడ్గం శిక్షింపగలదు, కాపాడగలదు, సూర్యుడు కాల్చగలదు లేదా దీవించగలదు, హాని చేయగలదు లేక స్పష్టపరచగలదు (కీర్తన. 84:11; మలాకీ 4:2 చూడు).

ఈ దర్శనం యొక్క ఉద్దేశాన్ని తిరిగి చెప్పనిమ్ము: ఎరగడానికిని ఎరిగిన దానిమీద పని చేయడానికిని క్రీస్తు వారికి శక్తి ఉంది. ఎరుగగల క్రీస్తు శక్తి దర్శనములో విదితమైయుంది: ఆయన సంఘాల మధ్యనున్నారు, గనుక ఏమి జరుగుతుందో ఆయనకు తెలుసు. ఆయన కన్నులు సమస్తాన్ని చూడగలవైయున్నాయి. తన జ్ఞానంపై కార్యం చేయడానికి శక్తియున్నది కూడ విదితమే: (తన కాళ్లతోను, ఖడ్గంతోను) శిక్షింప సిద్ధపడియున్నారు. (తన దక్షిణ హస్త బలముతో) ఆయన కాపాడ సిద్ధమైయున్నారు. 2, 3 అధ్యాయాలలోని దర్శనం యొక్క వర్తింపును చూడు: ఆ అధ్యాయాలలో, (సంగతులు) ఎరిగినవాడైయున్నట్టు యేసు చిత్రింపబడ్డారు (2:2, 9, 13), మరియు తాను ఎరిగిన దాని విషయంలో ఏదో ఒకటి చేయగలవాడైయున్నారు (2:5, 10, 11, 16, 17).

మొదటి శతాబ్దపు క్రైస్తవులకు ఆ దర్శనంలోని వర్తమానమేమంటే, తన ప్రజల పక్షంగా కార్యం జరిగించడానికి ప్రభువు సిద్ధంగాను, యిష్టంగాను, సమర్థుడుగాను ఉన్నారు. ఇరవై యొకటవ శతాబ్దపు క్రైస్తవులకు కూడ ఆయన సిద్ధంగానే ఉన్నారు! "యెహోవా నాకు వెలుగును రక్షణయునైయున్నాడు, నేను ఎవరికి భయపడుదును?" (కీర్తన. 27:1).

## యోహాను ఏ విధంగా ఫీలయ్యాడు (1:17)

దర్శనానికి యోహాను ఎలా రియాక్టయ్యాడు? అతడు యిలా రిపోర్టిచ్చారు:

“నేనాయనను చూడగానే చచ్చినవానివలె ఆయన పాదములయొద్ద పడితిని” (17ఎ వ.). ఆరాధించాలనే భావనతో యోహాను సాగిలపడలేదు;[46] కాని, భయముచేత జయింపబడి ఆయన పాదముల యొద్ద కూలిపోయాడు. ఆయన తన కుడి చేతిని అతని మీద ఉంచి, “భయపడకుము” అని అన్నారు (17బి వ.).

ప్రభువువారికి యోహాను బహు సన్నిహితమైన స్నేహితుడుగా ఉండేవాడు. అపొస్తలులు భోజన పంక్తిని కూర్చుండినప్పుడు, యోహాను ఆయన కుడిపార్శ్వమున కూర్చుండి, “ఆయన రొమ్మును ఆనుకొంటూ” ఉండేవాడు (యోహాను 13:23; KJV). “యేసు ప్రేమించిన శిష్యుడుగా” అతడున్నాడు (యోహాను 13:23) – అయినా ప్రభువును తన మహిమలో తిలకించినప్పుడు, “మరల మిమ్మును దర్శించడం మంచిది ప్రభువా!” అని అతడు అనలేదు కాని, క్షణిక దైవ దర్శనం యివ్వబడిన యితరులందరివలె, గదాతో తలమీద కొట్టబడినవానివలె అతడు కూలిపోయాడు (యెషయా 6:5; యెహెజ్కేలు 1:28; 3:23; 43:3; దానియేలు 8:17, 27; 10:8–10; మత్తయి 17:6; లూకా 5:8; అపొ. 26:14).

ప్రకటన “క్రీస్తుపై చివరి మాట” అని Eugene Peterson పిలిచి, “... చివరి మాట ... మనుష్య కుమారుని యొక్క దానియేలు దర్శనపు మహిమయైయున్నదని గుర్తించాడు.”[47] నేడు, తొట్టిలో పరుండబెట్టిన శిశువు ఎదిగి గొప్ప బోధకుడుగాను, స్వస్థతలు చేసేవానిగాను మాత్రమే జనులు ఆయనను చూస్తుంటారు. సిలువలో మరణించినవానిగాను, మృతులలోనుండి లేపబడినవానిగాను చాలామంది వినికూడ ఉంటారు. ఏదియెలాగున్నా, చాలా కొద్దిమంది ఆయనను “రాజులకు రాజుగాను, ప్రభువులకు ప్రభువుగాను ఒకే సర్వాధికారిగా” గుర్తిస్తారు (1 తిమోతి 6:15బి; ప్రకటన 17:14; 19:16 చూడు).

దేవుని సన్నిధికి మనం వచ్చినప్పుడు, కడపటి స్థితులను మనం వదులుకోవాలి. ఒకవైపు, భయముచేత మనం కూలిపోయినట్టయితే, “తండ్రి” అని మనం ఎవరిని పిలుస్తున్నామో ఆయనకు సన్నిహితంగా మనం రాలేం (మత్తయి 6:9). మరోవైపు, మనం అత్యధికమైన ఎరుకను కనుపరచినట్టయితే, ఆయన దేనికి పాత్రమైయున్నాడో ఆ భక్తి మర్యాదలు మనం యివ్వలేకపోతాం. హెబ్రీ రచయిత యిలా అన్నాడు, “ఆ కృప కలిగి వినయ భయభక్తులతో దేవునికి ప్రీతికరమైన సేవచేయుదము” (హెబ్రీ. 12:28). Warren Wiersbe యిలా అన్నాడు:

> నేటి సంఘానికి కావలసింది క్రీస్తును ఆయన మహిమను ఎరుగుటయై ఉంది. అత్యున్నతమైన సింహాసనమందు ఆసీనుడైనవానిగా మనం ఆయనను చూడవలసి యుంది (యెషయా 6:1). నేడు మన కూడికలలో భయభక్తి ఆరాధన లేకుండపోయే అపాయముంది. విరిగిపోయి ఆయన పాదాలమీద పడేదానికి బదులుగా మన కాళ్లమీద నిలబడడం అనేదానిమీద మనం అతిశయిస్తున్నాం.[48]

దుష్టత్వాన్ని శిక్షించే శక్తివంతుడగు ప్రభువు అనే భావనతో కొందరు సౌకర్యంగా ఉండలేక పోతున్నారు. వారికి యూదుల వద్దవాడు, వెల వెలపోవు గలిలయుడు, సాధువైన గొర్రెల కాపరి కావాలి. ఏదియెలాగున్నా, దుష్టత్వం నీ జీవితంలోనికి వచ్చినప్పుడు – లోకం నీకు వ్యతిరేకంగా

తిరిగినప్పుడు, కిటికీలోగుండ నిరీక్షణ పారిపోయినప్పుడు – నీ సమస్యలు, నీ గుండెనొప్పులు ఎరిగి వాటి విషయమై ఏదైనా చేయగల శక్తిమంతుడు ఒకడు నీకు అవసరం! అలా మనకు అవసరమైనవారు యేసు అని ప్రకటన 1:9–20 అంటుంది.

## ముగింపు

ఈ పఠనానికి ఫలితంగా, "మనుష్యకుమారుని పోలిన ఒకడు" అని దానియేలు వర్ణించిన ఆయనకొరకు శ్రేష్ఠమైన అభినందన కలిగియుండాలనేది నా ప్రార్థన. మిగిలిన వర్ణనలు ప్రకటన గ్రంథంలో కన్పిస్తాయి (5:6, 7; 12:1–6; 14:1, 14; 19:16; 22:12–17), అయితే 1వ అధ్యాయంలో ఉన్నంత ఎక్కడా లేదు. ఇక్కడ ఆయన ఘనత, ఆయన ప్రభావము, ఆయన శక్తి ప్రదర్శించబడ్డాయి!

(మతాన్ని వీడిన) జూలియన్ కాన్‌స్టాంటైన్‌కు nephew క్రైస్తవ కుటుంబంలో పెంచబడ్డాడు; కాని తన యౌవన దశలో అతడు తన క్రైస్తవ విశ్వాసాన్ని విసర్జించి విగ్రహారాధనా మతాన్ని అవలంభించాడు. క్రైస్తవ్యాన్ని తుడిచివేయాలని తన జీవిత లక్ష్యంగా పెట్టుకున్నాడు. క్రీ.శ. 363లో, పారసీక దేశంపై అతడు దండయాత్ర చేసినప్పుడు, అతని సైన్యంలో అపహాస్యం చేయబడుతున్న ఒక క్రైస్తవుని ఒక సైనికుడు, "ఇప్పుడు మీ వడ్లవాడు (వడ్రంగి) ఎక్కడ?" అని అడిగాడట. అందుకు "చక్రవర్తి కొరకు సమాధి పెట్టె సిద్ధం చేస్తున్నాడు" అని ఆ క్రైస్తవుడు బదులిచ్చాడట. కొన్ని నెలల తరువాత, యుద్ధంలో జూలియన్ చావుదెబ్బచే గాయపడ్డాడు. మరణం ఆసన్నమౌతున్నప్పుడు, పరలోకంవైపు కన్నులెత్తి, "ఓ గలిలయుడా! నీవే జయించావు!" అని కేక వేశాడట.[49]

విశ్వాసాన్ని వదులుకున్న జూలియన్‌వలె ఉండవద్దు; క్రీస్తు యొక్క ఆధిపత్యాన్ని అంగీకరించడానికి మరణంవరకు వేచియుండకు. ఇప్పుడే ఆయన యెదుట మోకరించు, నేడే ఆయనను నీ జీవిత ప్రభువుగా స్వీకరించు (మత్తయి 10:32); అనుదినము ఆయన కొరకు జీవించడానికి ప్రయత్నించు![50]

---

## సువార్తికులకు, ఉపదేశకులకు నోట్సు

ఈ దర్శనాన్ని పెద్ద బొమ్మగా వేసికోవచ్చు. నీ ఉపదేశం కొరకు నీవు ఈ బొమ్మను పెద్దదిగా చేసికోవచ్చు.

యేసు ఎడమచేతిలో ఉన్న తాళపు చెవి ఏమని నీవు ఆశ్చర్యపోవచ్చు, 1:18లో "మరణము యొక్కయు పాతాళ లోకము యొక్కయు తాళపుచెవి," 3:7లో "దావీదు తాళపుచెవి" సూచించబడ్డాయి.




సూచనలు

[1]దానియేలు 2లో నెబుకద్నెజరు కల భావాన్ని పోలినదే ఈ దర్శనం యొక్క ప్రాథమిక భావం: రోమా సామ్రాజ్య కాలంలో, క్రీస్తు తన సంఘాన్ని (“ఎన్నటికి లయము కాని రాజ్యాన్ని స్థాపించును,” అది “నిరంతరం నిలుచును”; దానియేలు 2:44; దానియేలు 7:15–18, 27 చూడు). ఈ స్టడీలో మన దృష్టి “మనుష్య కుమారుని పోలినవాని” మీదనే. [2]“లేక మనుష్య కుమారుడు” అని NASB ఫుట్‌నోట్‌లో ఉంది. [3]Robert Mounce, notes on the Book of Revelation in *The NIV Study Bible*, gen. ed. Kenneth Barker (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1985), 1926. [4]William Barclay, *The Revelation of John*, vol. 1, rev. ed., The Daily Study Bible Series (Philadelphia: Westminster Press, 1976), 40. [5]రాజ్యం యింకా రాలేదని కొందరు అనడం ఎంత వింత? “యోహానును, తన సమకాలిక సహోదరులును రాజ్యం కొరకు కనిపెట్టువారు కాక రాజ్యములో పాలివారై యున్నారు” (Rubel Shelly, *The Lamb and His Enemies: Understanding the Book of Revelation* [Nashville: 20th Century Christian Foundation, 1983], 23). [6]The KJVలో “patience” అని ఉంది. “ఓర్పుతో సహించడం.” [7]యోహాను భూతకాలం ఉపయోగించినందున “అతడు” యికను అక్కడ లేడనే భావాన్ని కొందరు సూచించారు. అతడు ప్రకటన గ్రంథ రచనను ముగించే సమయానికి ఎఫెసుకు తిరిగి వచ్చినట్టు వారి నమ్మకం. అది కావచ్చు. కాని “was” అని తర్జుమా చేయబడిన మాటకు “came to be” అని

అర్థం. పత్మాసు ద్వీపానికి “అతడు ఎలా వచ్చాడో” తన పాఠకులకు తెలిపాడు. అతడు యింకా అక్కడ ఉన్నాడో లేదో ఈ లేఖనం తెలుపలేదు. [8]Don Shackelford, “Foreword,” *Harding University Lectures* (1992): 5. [9]“దేవుని వాక్యము నిమిత్తమును, యేసును గూర్చిన సాక్ష్యము నిమిత్తమును” అంటే యోహాను అక్కడ ప్రసంగించడానికి వెళ్లాడనే భావం రావచ్చు. లేదా ప్రకటనను పొందడానికి అక్కడికి వెళ్లియుండవచ్చు. ఏదియెలాగున్నా, (6:9; 20:4)లోని పద ప్రయోగం హింస అనే భావానికి సంబంధించినది. [10]“ప్రభువు దినము” అనేదాన్ని “ప్రభువు యొక్క దినము” అనేదానితో తబ్బిబ్బు చేయకూడదు. ఇది బైబిలంతటిలో దేవుని తీర్పు దినముగా ఉపయోగించబడింది. తరచుగా చివరి దినాన్ని సూచిస్తుంది (యెషయా 2:12; యోవేలు 2:31; యోహాను 8:56).

[11]Walter Bauer, *A Greek-English Lexicon of the New Testament and Other Early Christian Literature*, 4th rev. ed., eds. William F. Arndt and F. Wilbur Gingrich (Cambridge: University Press, 1952), 459. [12]ప్రభువు దినమును వారములో మొదటి దినముగా ఆది రచయితలు ఉపయోగించినట్టు Homer Hailey, *Revelation: An Introduction and Commentary* (Grand Rapids, Mich.: Baker Book House, 1979), 107. [13]“ప్రభువు దినాన్ని” Seventh dayని సూచిస్తున్నట్టు మార్కు 2:28ని misquote చేసి “మనుష్య కుమారుడు సబ్బాతుకు ప్రభువు” అని అంటారు. సబ్బాతు దినంతో చేర్చి యేసు ప్రతి దినమునకు ప్రభువు అనే భావనను అది నొక్కి చెప్తుంది. ప్రకటన 1:10లోని “ప్రభువు దినము” మార్కు 2:28లోని పదానికి – ఇంగ్లీషులోను, గ్రీకులోను వ్యత్యాసంగానే ఉంది. [14]మత్తయి 22:43లో “ఆత్మచే” ప్రేరేపింపబడి అనే భావం ఉపయోగించబడింది. [15]ఇతర అర్థాలు సాధ్యమే. “ఆత్మతోను” ఆరాధించాలని యోహాను 4:24 తెలుపుతుంది. ప్రకటన 1:10లో ఆ గ్రీకు పదాలే ఉపయోగింపబడ్డాయి. అందు “ఆత్మలో” అన్న మాటకు, యోహాను కేవలం ఆరాధిస్తున్నాడనే భావం కావచ్చు. “ఆత్మలో” అన్న మాటకు భావమేమైయున్నా, తాను పొందబోవు ప్రకటనను పొంద యోహాను సిద్ధమైనట్టు సూచిస్తుంది. [16]అదేవిధంగా, పేతురు ప్రార్థనా సమయం, తాను పొందిన దర్శనాన్ని పొంద సిద్ధమైయున్నాడు (అపొ. 10:9, 10). [17]ఈ పేరా William Hendriksen, *More Than Conquerors* (Grand Rapids, Mich.: Baker Book House, 1954), 70. [18]ఇది బూరధ్వని కాదు, బూరవంటి ధ్వని అని గమనించాలి. ఈ వ్యత్యాసాన్ని మనస్సులో ఉంచుకోవాలి. ప్రకటనలో తరచుగా మనం ఎదుర్కొంటాం. [19]దృష్టిని ఆకర్షించడానికిని, ప్రాముఖ్యమైన విషయాలను పరిచయం చేయడానికిని బూరలు ఊదడం జరుగుతుంది. పాత నిబంధనలో ఉపయోగింపబడిన దానికి, సంఖ్యా. 10 చూడు. [20]“నేను అల్ఫాయు ఓమెగయు ఆదియు అంతమునై యున్నాను” అని ప్రభువైన యేసు పరిచయం చేసికొన్నారు (17 వ. చూడు). ఈ మాటలు ముందున్న ప్రాచీన ప్రతులలో లేవు గనుక NASBలోగాని, నవీన తర్జుమాలలో గాని కన్పించవు. అయినా, ఆ స్వరము యేసు స్వరమైయుండవచ్చు: యోహాను చూడ తిరిగినప్పుడు, అతడు చూచింది యేసునే. కొద్దిసేపటికి వ్రాయుమనే మాటలను యేసు మరల చెప్పారు.

[21]అక్షరార్థంగా, “చుట్టలో వ్రాయుమనేది” సందేశం (NIV). పేజీలు ఉండే పుస్తకాలు క్రీ.శ. రెండవ శతాబ్దంవరకు కనుగొనబడలేదు. [22]ఇది యిష్టం వచ్చినట్టు పొందుపరచింది కాదు. “ఆసియాలోని ఏడు సంఘములు మరియు పత్మాసు ద్వీపం” అనే దేశ పటాన్ని చూడు. ఎఫెసునుండి తుయతైరవైపు లోపలికి వెళ్లతావు. తుయతైరానుండి, దక్షిణంగా సార్దీస్, ఫిలదెల్ఫియ, లవొదికయకు వెళ్లతావు. పశ్చిమంగా తిరిగి వెనుకకు వస్తే ఎఫెసు వృత్తము సంపూర్ణతకు గురుతైయుంది. ప్రయాణంలో చూపబడిన వృత్తం ఆనాటి ఏడు సంఘాలు. ఆనాటి సంఘాలన్నిటికిని, ఏనాటి సంఘాలకు సయితము గురుతైయున్నట్టు యిది ఒక రుజువైయుంది. [23]“మాట్లాడుతున్నదెవరో చూడ వెనుదిరిగితినని” దాని అర్థం. [24]యోహాను ప్రకటన వ్రాసిన తరువాతనే మైనపు ఒత్తులు కనుగొనబడ్డాయి. KJV “candlesticks” అని అన్నది. [25]ఈయన యేసు అన్న సంగతి మనకు తెలుసు, ఎందుకంటే, 18వ వచనంలో, “మృతుడనైతిని గాని యిదిగో యుగయుగములు సజీవుడనైయున్నాను” అని ఆయన అన్నారు. 2:18లో ఆయన తన్ను “దేవుని కుమారుడని” సూచించుకున్నారు. [26]ఈ విధానం పాఠానికి పాఠానికి మారుతూ ఉంటుంది. కాని ఒక దృశ్యాన్ని చర్చించేటప్పుడు, పాఠంలో ఎక్కడో ఒక చోట ప్రస్తావించబడిన మూడు మెట్లు సాధారణంగా కన్పిస్తాయి. [27]ఉదాహరణకు, సముద్ర మృగానికి ఏడు తలలున్నట్టు వర్ణించబడింది (13:1), కాని మరొక లేఖన భాగంలో, దానికి కేవలం ఒక్క నోరు ఉన్నట్టు చెప్పబడింది (16:13). [28]ఒకటవ అధ్యాయంలో, “మనుష్య కుమారుని పోలిన ఒకడు” “దీప స్తంభముల మధ్య నిలిచి ఉన్నట్టు” గోచరిస్తుంది (13 వ.). మరోవైపు, అధ్యాయం 2, “ఏడు దీపస్తంభముల మధ్య సంచరించుతున్నట్టు” ప్రస్తావించింది (1వ వచనం). [29]*The Holy Bible: The New Testament in Modern Speech*, ed. Richard F. Weymouth. Quoted in *The New Testament from 26 Translations* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1967). [30]“ఖడ్గము” అని తర్జుమా చేయబడిన గ్రీకు పదం పొట్టిగా ఉన్న రోమీయుల (*machaira*) కాదు  సరిగదా సన్నగా పొడవుగా ఉండే పట్టా కత్తి కూడ కాదు. త్రాసియాలో

(*rhomphia*) ఆరంభమైన బరువైన యుద్ధపు ఖడ్గాన్ని సూచిస్తుంది.

[31]దీనికి సంబంధించిన పదం "అధికారము" అనే పదం. [32]మొదటి దర్శనంలోని ప్రతి వివరణ ప్రాముఖ్యమైయున్నట్టు యితర సూచనలవలన మనం ఎరుగుతాం: యేసు రెండు సింబల్స్‌ను వివరించారన్న వాస్తవం వాటి ప్రాముఖ్యతను నొక్కి చెప్తూతున్నాయి. పైగా, దీపస్తంభముల సింబాలిజం 2:5లోని హెచ్చరికలో ఉపయోగింపబడింది. [33]ఈ విధంగా యేసు "దీప స్తంభముల మధ్య" నిలువగలిగారు (13 వ.). [34]వర్తింపు చేయవచ్చు: దీప స్తంభాలు స్థానిక సంఘాలు. మనం మన వెలుగు ప్రకాశింపజేయాలంటే, మనం స్థానిక సంఘంలో చురుకైన సభ్యులమైయుండాలి. స్థానిక స్వయం పరిపాలనకు సంబంధించి యిక్కడ మరో సత్యము బోధింపబడవచ్చు: వ్యక్తిగతంగా ఉన్న దీపస్తంభాలు ప్రతిదీ వేరుగానున్నదై, స్వతంత్రముగానుండి కేవలం క్రీస్తువారికి మాత్రమే పూటపడినదైయుంటుంది. [35]ఏడింటిలో ప్రభువు అయిదింటిని ఖండించారు. ఆయన వాటిని గూర్చి లక్ష్యపెట్టి యుండనియెడల వాటి విషయమై పట్టించుకొనకయుండేవారే. [36]ఇది క్రొత్త నిబంధనలో యేసును గూర్చిన ఒకే వర్ణన – అది కూడ అక్షరార్థమైనది కాదు. [37]పని చేసే మనుష్యులు పొట్టి అంగీలను ధరించుకునేవారు, నడుమునకు దట్టీగా గుడ్డగాని, బెల్టుగాని కట్టుకునేవారు. యేసైతే పొడవైన అంగీని ధరించుకొని, రొమ్మునకు బంగారు దట్టీ కట్టుకొనియుండెను. 13వ వచనంలో కొందరు వ్యాఖ్యానకర్తలు ప్రధాన యాజకుని వస్త్రధారణను చూచారు (నిర్గమ. 28:4, 39; 29:5; లేవీ. 16:4లను 13వ వచనంతో పోల్చి చూడు). [38]"అపరంజి" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదం సంయుక్తమైనది, అందులో "రాగి" చేర్చబడియుంటుంది, అయితే రాగి మిశ్రమం దేనికి ఉద్దేశింపబడిందో తేటగా లేదు. ఇత్తడి లోహం రాగి, జింకు కలయికయై ఉంది. కంచు అనే లోహంలో రాగి, తగరము కలిసియుంటాయి. ఇత్తడి, కంచు అనే రెండును వాటి బలానికిని తుప్పుపట్టక నిలిచియుండే స్థితికిని ప్రసిద్ధిగాంచినవి. [39]గ్రీకు పదం *aggelos.* గ్రీకులో రెండు గామాలు ఒకదాని ప్రక్కన ఒకటి ఉంచితే, వాటిలో మొదటి గామా గ్రీకులోని 'ను' (ను సౌండులా) పలుకుతుంది [40]"పరసంబంధమైన వర్తమానికులని" కొందరు, "భూసంబంధమైన వర్తమానికులని" మరికొందరు అంటారు.

[41]ఉదాహరణకు, 2:1, 2లో "ఎఫెసులో ఉన్న సంఘపు దూతకు ఈలాగు వ్రాయుము: … నీ కష్టమును, నీ సహనమును నేనెరుగుదును." "నీ" అనే పదం గ్రీకులో కూడ ఏక వచనమేగాని బహు వచనం కాదు. స్థానిక సంఘాలకు బాధ్యులైయున్న గార్డియన్ ఏంజెల్స్ ఉన్నట్టు కొందరు సూచించారు. అయితే ప్రతి స్థానిక సంఘానికి ఒక దూత ఏర్పరచబడినట్టు లేఖనాలు చెప్పడం లేదు. [42]ప్రతి స్థానిక సంఘానికి దాని "కాపరియో" లేక "బిషప్పో" సంఘపు "దూతయైనట్టు" మత శాఖల వ్యాఖ్యానాలు సూచించాయి. కాని ఒక్క కాపరి/ ఒక్క బిషప్పు అనే నవీన మతశాఖల విధానం క్రొత్త నిబంధన రచనా కాలానికి తెలియనిదైయుండింది. [43]ప్రతి దూతయు స్థానిక సంఘం యొక్క పెద్దలకు సూచనగా నిలిచియున్నట్టు కొందరన్నారు. [44]క్రైస్తవుడు "కృపలోనుండి పడిపోడని" దాని అర్థం కాదు. యోహాను 10:28 మరియు యితర లేఖన భాగాలు దేవుడు ఏమి చేయగలడో తెలుపుతున్నాయి గాని మానవుడు ఏమి చేయవచ్చునో కాదు. "తాను నిలుచుచున్నానని తలంచుకొనువాడు పడిపోకుండునట్లు జాగ్రత్తపడాలని" గ్రంథం అంటుంది (1 కొరింథీ. 10:12). [45]ప్రకటన 1లోని "ఖడ్గము" అనేదానికి గ్రీకు పదం ఎఫెసీ. 6, హెబ్రీ. 4లోని గ్రీకు పదం కాదు. ఎందుకంటె, ప్రకటన 1లోని వాక్యము యొక్క ఉద్దేశం వేరైనదైయుంది, కాని వాక్యము "ఖడ్గమనే" వర్ణన ఒక్కటే. [46]4:10లో ఆ 24గురు దేవుని పూజించడానికి ఆ సింహాసనం ఎదుట సాగిలపడ్డారు కాని ("భయపడకుము") అని ప్రభువు యోహానుతో చెప్పిన మాటలను చూస్తుంటే భయముతో అతడు ఒరిగి పోయినట్టు కన్పిస్తుంది. [47]Eugene H. Peterson, *Reversed Thunder* (San Francisco: HarperCollins Publishers, 1988), 32. [48]Warren W. Wiersbe, *The Bible Exposition Commentary,* vol. 2 (Wheaton, Ill.: Victor Books, 1989), 570. [49]ఈ కథ Theodoret, *Church History* 3.20లో కన్పిస్తుంది. [50]ఈ పాఠాన్ని ప్రసంగంగా ఉపయోగించితే, క్రైస్తవేతరులకు బాప్తిస్మం పొందవలసిన అవసరతను గూర్చి చెప్పు (మార్కు 16:16; అపో. 2:38), నమ్మకత్వంలేని క్రైస్తవులు నమ్మకంగా ఉండవలసిన అవసరం, పునరుద్ధరింపబడవలసిన అవసరతను గూర్చి తెలుపు (గలతీ. 6:1; అపో. 8:22; యాకోబు 5:16).

## రివ్యూ మరియు చర్చ కొరకైన ప్రశ్నలు

1. "మనుష్య కుమారుని పోలిన యొకని" దర్శనం చూచిన పాత నిబంధన ప్రవక్త ఎవరు?
2. "మనుష్య కుమారుని పోలిన ఒకడు" ఎవరు?
3. యోహాను పత్మాసు ద్వీపంలో ఎందుకున్నాడు? "దేవుని వాక్యము నిమిత్తమును, యేసును గూర్చిన సాక్ష్యము నిమిత్తమును" నీవెప్పుడైనా హింసింపబడ్డావా? అలా హింసింపబడినవారు నీకెవరైనా తెలుసా? ఆ హింస నిన్ను ఎలా ఫీలయ్యేలా చేసింది?
4. "ప్రభువు దినము" అని దేన్ని సూచించడం జరిగింది?
5. "ఆత్మలో ఉన్నానని" యోహాను అంటే నీవేమనుకుంటావ్?
6. ఆసియాలోని ఏడు సంఘాలను పటంలో గుర్తించు.
7. మొదటి అధ్యాయంలోని దర్శనాన్ని గీయుము.
8. 1:12-19లో క్రీస్తును గూర్చిన వర్ణన నీకెట్టి భావాన్ని కలిగిస్తుంది?
9. 1వ అధ్యాయపు దర్శన వివరాలు ప్రాముఖ్యమా? దర్శనముల వివరాల విషయంలో యిది రూలా లేక మినహాయింపా?
10. దర్శనంలో ఏడు దీపస్తంభాలు వేటిని సూచిస్తున్నాయి?
11. నీవు హాజరౌతున్న స్థానిక సంఘం చిన్నదైనా, ప్రభువుకు అది ప్రాముఖ్యమేనా?
12. ప్రభువు మాటను బట్టి ఏడు నక్షత్రాలు దేనిని సూచిస్తున్నాయి?
13. "దూత" అంటే అక్షరార్థమేమి?
14. నక్షత్రాలు/సంఘమునకు దూతలు అనేదానికి కొన్ని సాధ్యమైన వ్యాఖ్యానాలేవి? ఈ పాఠం ప్రకారం యేసు తన కుడి చేత ఆ ఏడు నక్షత్రాలను పట్టుకొనడంలో పాయింటు ఏమి? ఈ గురుతుకు వీలయ్యే యితర వర్తింపులేవి?
15. పాఠం ప్రకారం, దర్శనమంతటి భావమేమి? ఈ దర్శనంలో ఏ యితర సందేశాలున్నట్టు?
16. ప్రభువు సముఖానికి వచ్చినప్పుడు ఏ రెండు విపరీతాలను మనం తొలిగించాలి?



పత్మాసు ద్వీపములో యోహాను (1:9)



దీప స్తంభముల మధ్య సంచరించు యేసు దర్శనం (1:13)